వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## 250కోట్ల వ్యయంతో సోమేశ్వరం ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన ఎమ్మెల్యే కొరముట్ల



రాజంపేట అర్బన్ మార్చి 11, ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు, చిట్వేలి రైతాంగానికి సోమశిల బ్యాక్‌వాటర్ మళ్లించే ఎత్తిపోతల పథకం వరప్రసాదిని అని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెనగలూరు మండలంలోని శింగనమల వద్ద సోమశిల వెనుకజలాల సమీపంలో శిలాఫలానికి వారు శంకుస్థాపన చేశారు. పెనగలూరు మండలంలో శింగనమల. ఓబిలి, సిద్ధవరం కట్టావారిపల్లి పెనగలూరు, గోవిందంపల్లి, చెరువులతో పాటు చిట్వేలి మండలంలో కలిపి 22 చెరువులకు నీరు అందుతుందని వారు పేర్కొన్నారు. ఈ పథకం అమలు జరిగితే రెండు మండలాల బీడు భూములు సస్యశ్యామలం అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చక్రపాణి, జడ్‌పిటిసి సుబ్బరాయుడు, చిట్వేలి ఎంపిపి చంద్ర, కోడూరు వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, సీనియర్ నాయకులు బి. నరసింహారెడ్డి, చిట్వేలి మండల వైసిపి నేత ఎల్‌వి మోహన్‌రెడ్డి, పెనగలూరు నేత ప్రతాప్‌రెడ్డి, లింగం లక్ష్మీకర్, మాజీ జడ్‌పిటిసి నరసింహులు పాల్గొన్నారు.

## వైసిపితోనే పట్టణంలో శాంతి అభివృద్ధి

**- ప్రతి గ్రామానికి వెలిగల్లు నీటిని అందించి తీరుతా**

**- ఏడాదిలోగా పట్టణంలో ప్రతి రోజూ తాగునీరు అందేలా కృషి**

**- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**




రాయచోటి, మార్చి 11, ప్రభాత వార్త :

రాయచోటి పట్టణం, నియోజకవర్గ అభివృద్ధి శాంతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. సోమవారం రాయచోటి పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బండ్లపెంటలోని మదరసాలో ప్రత్యేక పూజలు అనంతరం మండలి డిప్యూటి ఛైర్మన్ జకియాఖానం, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో రాయచోటి నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా మార్చడంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేశామన్నారు. రాయచోటి పట్టణానికి శాశ్వత తాగునీటిని అందేలా ప్రత్యేక ప్రణాళికలను రూపొందించామన్నారు. ప్రతి గ్రామానికి వెలిగల్లు నీటిని అందించి తీరుతామన్నారు. వెలిగల్లు అదనపు నీటి పథకం ద్వారా ఏడాది లోగా పట్టణంలో ప్రతి రోజూ తాగునీరు సరఫరా అయ్యేలా కృషి చేస్తున్నామన్నారు. అన్ని వర్గాలకు సిఎం జగన్ మేలు చేసేందునే 175 స్థానాలలో ఒంటరిగా పోటీ చేస్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తండ్రికి మించిన తనయుడుగా జగన్ పేరొందన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, బిజెపిలు ఏకమైనా ప్రజల అండదండలు జగనన్నకు ఉండేంతవరకు ఎవ్వరూ ఏమీ చేయలేరన్నారు. తాను ఏమైతే చేయగలుతానో అదే జగన్ చెబుతున్నారన్నారు. ఇది జగన్ నిజాయితీకి నిదర్శనమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరిగిన మేలునఉ ప్రతి ఒక్కరూ గుర్తించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపి అభ్యర్థిగా మిథున్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.7లక్షల విలువ చేసే బంగారు నగలు చోరీ



రాజంపేట అర్బన్ మార్చి 11, ప్రభాతవార్త

రాజంపేట పట్టణం బైపాస్ పట్టణంలో గుర్తుతెలియని వ్యక్తుల ఇంట్లో ఎవరూ లేని సయంలో ఓ ఇంటిని దోచుకున్న సంఘటన చోటు చేసుకుంది. బైపాస్ సమీపంలో సయ్యద్ ఫాతిమాభాను నివసిస్తోంది. రాత్రి సమీప బంధువులకు ఆరోగ్యం బాగలేకపోవడంతో వారితో పాటు ఆసుపత్రికి వెళ్లి అక్కడే ఉండిపోయింది. ఇదే అదనుగా గుర్తు తెలియని వ్యక్తులు 100గ్రాముల బంగారు నగలు, రూ.1.70లక్షలు నగదు దోచుకు వెళ్లారు. ఇంటి తలుపులు రాడ్‌తో పగుల కొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ఉదయం ఇంటికి వెళ్లిన పిల్లలు ఇంటి తలుపులు తెరిచి ఉండడం చూసి తల్లికి సమాచారం ఇచ్చారు. వెంటనే ఆమె మన్నూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గంగమ్మ జాతర... జన జాతర



**-తల్లీ అనుగ్రహించమ్మ అనంతపురం గంగమ్మ తల్లీ**
**-గంగమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు**
**-సీమ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు**
**-అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించిన చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి**
**- సంతానం కోసం భారీ ఎత్తున వరపడిన మహిళలు**
**-ప్రతేక్య అకర్శనగా ఎద్దుల బండి,చాందీని,**

లక్కిరెడ్డిపల్లె, మార్చి11, ప్రభాతవార్త:

రాయలసీమలో ప్రసిద్దిగాంచిన లక్కిరెడ్డిపల్లె మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ జాతర భక్త జన సంద్రంగా సాగింది, గురువారం నిండు తిరుణాల ఘనంగా జరిగింది. జాతరకు జిల్లా నుంచే కాకుండా రాయలసీమ,తెలంగాణ,కర్నాటక,తమిళనాడు నలుమూలల నుంచి భక్తులు పోటెత్తారు.అమ్మవారికి పుట్టినిల్లు అయిన లక్కిరెడ్డిపల్లె మండలం కూర్నుతల పంచాయితీ చాగులగుట్టపల్లె నుంచి సోమవారం తెల్లవారుజామున చాగులగుట్టపల్లె నుంచి అమ్మవారి చెల్లెలు అయిన కుర్నూతల గంగమ్మ భారీ ఊరేగింపు మేళతాళాల నడుమ అనంతపురం గ్రామంలోని ప్రధాన ఆలయానికి సోమవారం ఉదయం 7గంటలకు చేరుకుంది. భారీ ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చెల్లు వంశీయులైన గంగన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గౌడ్ (ఈడిగ) వర్గంనికి చేందిన వారు కల్లుముంతలతో పూజలు చేసి అమ్మవారిని ఆలయంలోకి ప్రవేశింపజేశారు. అనంతరం అలయం నుందు ఉదయం 5గంటలనుండి మహిళలు సంతానం కోసం దాదాపు 100మంది మహిళలు వరపడిన మహిళలకు సిద్దుల ఆన్నం ప్రసాదమును ప్రతి ఏడాది చౌటపల్లె గ్రామం వాసులు అయిన రామయ్యగారి రెడ్డప్పరెడ్డి కుటుంబీకులు ఆమ్మవారి సిద్దుల ప్రసాదం తయారు చేసి అనంతరం గంగమ్మ తల్లీకి పూజాలు చేసి అమ్మవారికి నైవేద్యం పేట్టిన తరువాత వరబడిన మహిళలకు సిద్దుల ప్రసాదాన్ని పంచిపెట్టారు.

### ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం

జాతర సందర్బంగా గంగమ్మ తల్లీని గంగమ్మ తల్లి సేవ సమితి అద్వర్యంలో అమ్మ వారికి ప్రతేక్యమైన పూలతో దాతల సమకారంతో అమ్మవారిని ప్రత్యేకంగా అలకరించారు అలయ ఈవో రవి ంద్ర రాజు.అలయ చేర్మన్ మురికినాటి రెడ్డెయ్య అలయంలో ప్రతేక్యంగా శ్రద్ద వహించారు అమ్మవారి అలంకరణ పై ప్రత్యేక శ్రద్ద వహించి చూడడానికి అద్బుతంగా అలంకరించారు,

**-భారీగా బోనాలు సమర్పణ:**

ఈఏడాది వర్షాలు బాగా కురవడంతో పంటలు చేతికి అంది గంగమ్మ జాతర భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. మొక్కుబడులు సమర్పించేందుకు రాయలసీమ జిల్లాల నలుమూలల నుంచి జాతరకు చేరుకున్న భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయం ఎదుట వేలాదిగా మేకపోతులు, పొట్టేళ్ళు , కోళ్ళను మెక్కులు ఇచ్చారు.

**-జాతరలో సిరిమానోత్సవం**

గంగమ్మ జాతరలో సిరిమానోత్సవాన్ని వడ్డేపల్లివాసులు వైభవంగా నిర్వహించారు. కోరికలు తీరిన భక్తులు పెద్ద ఎత్తున చాందినీలు,టె ంకాయ బండ్లు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. వీరబల్లి మండలం పుత్తవాండ్లపల్లె గ్రామం నుండి ప్రతి ఏడాది విఅర్ వెంకట్రామి రెడ్డి కు ంటుంబ సభ్యలు కుంకుమ బండిని ఈఏడాది కూడా రావడంతో భక్తులను కనువిందు చేసింది భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో జాతర జనసంద్రంగా మారింది.

**-పట్టువస్త్రాలు సమర్పించిన మాజి ఏమ్మెల్యే మోహన్ రెడ్డి**

అనంతపురం గంగమ్మ జాతరను పురష్కరించుకుని గంగమ్మ తల్లికి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి,యంపిరాయచోటి ఏమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మాజీ ఎంపీపీ రెడ్డెయ్య,జెడ్పిటిసి రమాదేవి పట్టువస్త్రాలు తీసుకొచ్చారు. వీరికి ఆలయ రవి ంద్ర రాజు.అలయ చేర్మన్ మురికినాటి రెడ్డెయ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారికి ప్రతేక్య పూజాల అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

**-ప్రత్యేక ఆకర్షణగా బండలాగుడు పోటీలు:**

గంగమ్మ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా బండలాగుడు పోటీలు కానాల గంగిరెడ్డి ప్రతి ఏడాది నిర్వహింసు ్తంటారు ఈ,ఏడాది జిల్లాలోని ఒంగోలు గిత్తలతో పాటు ఇతర జిల్లాల నుంచి దాదాపు 10 జతలా వృషభాలు బండలాగుడు పోటీలు న్వహించారు. ఈపోటీలను ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి,మేయరు సురేష్ బాబు,కడప జెడ్పి చేర్మన్ అమర రెడ్డి,యంపిపి సుదర్శన్ రెడ్డి, జెడ్పిటిసి రమాదేవి, ప్రారంభించారు. గెలుపొందిన వారికి అలయ చేర్మన్ మురికినాటి రెడ్డెయ్య కనాల గంగిరెడ్డిలు కలసి బహుమతులు అందచేశారు పోట్టిలో పాల్గోన్నా

జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు :

గంగమ్మ జాతరపురష్కరించుకుని యువకులుకు రేలారే రేలా,మరియు చెక్కభజన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అదివారం రాత్రి సాసవల చిన్నమ్మ నాటకం, హరికథ, చెక్కభజన , చాందినీబండ్లు పలువురికి ఆకట్టుకున్నాయి. తుమ్మల హరినాద్,మహదేవా అద్వర్యంలో సాంస్కృక కార్యక్రమాలు నిర్విహించారు

**గంగమ్మ జాతరలో భారీ బందోబస్తు :**

జాతరకు ఈఏడాది పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో డిఎస్పీ రవి ంద్ర రాజు.అలయ చేర్మన్ మురికినాటి రెడ్డెయ,లక్కిరెడ్డిపల్లె సిఐ రాజు ఆధ్వర్యంలో 7మంది సీఐలు ,12 మంది ఎస్ఐలు , 500మందికిపైగా పోలీసులతో పాటు యస్ ఐ వినోద్‌కుమార్ బందోబస్తు నిర్వహిస్తున్నారు.





# పులివెందుల అభివృద్ధి..అనంతం..!!

**- సొంతగడ్డపై మమకారం ఎప్పటకీ తీరనిది - అభివృద్ధికి నిదర్శనం పులివెందుల పట్టణం**

**- రూ.861.84కోట్లతో అభివృద్ధి చేసిన నిర్మాణాలను ప్రారంభించిన సీఎం జగన్**

పులివెందుల, మార్చి 11, ప్రభాతవార్త ః సొంత గడ్డపై ముఖ్యమంత్రిగా మీ అందరి ముందు నిలుచున్నాననంటే మీ అందరి అభిమానం, ఆశీస్సులు, దీవెనలే కారణమని, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి పులివెందులలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి అనేది ఇక అనంతం అని, కాలానుగుణంగా అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుదని, సొంతగడ్డపై మమకారం ఎప్పటికీ తీరిపోయేది కాదని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందులలో రూ.861.84కోట్లతో అభివృద్ధి చేసిన నిర్మాణ పనులను సోమవారం సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.861.84కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు శంకుస్థాపన చేశానని, ఇది అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమన్నారు.



## దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి బెయిల్ మంజూరు

పులివెందుల, మార్చి 11, ప్రభాతవార్త ః మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిలును సోమవారం మంజూరు చేసింది. 2021 నవంబరు 17న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివశంకర్‌రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. సీబీఐ కోర్టు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిని రిమాండ్‌పై చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు పంపించారు. ఈ నేపథ్యంలో హైదరాబాదు హైకోర్టు సోమవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.2లక్షలతో రెండు షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. అలాగే హైదరాబాదు విడిచి వెళ్లకూడదని, పాసుపోర్టు సరెండరు చేయాలని, ప్రతి సోమవారం హైదరాబాదు సీసీఎస్ పోలీసుల ముందు హాజరు కావాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. దీంతో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న శంకర్‌రెడ్డికి బెయిల్ మంజూరు కావడంతో వచ్చే వారంలో వైఎస్ భాస్కర్‌రెడ్డికి కూడా బెయిల్ మంజూరవుతుందని వైకాపా అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

## సచివాలయ వ్యవస్థతోనే గ్రామస్వరాజ్యంఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, మార్చి 11 ప్రభాతవార్తః నియోజకవర్గంలో శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి గుర్రంకొండ మండలం శెట్టివారిపల్లె పంచాయతీ లో నూతన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం మండలంలోని అమిలేపల్లె పంచాయతీలో నూతన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లను ప్రారంభించారు.అనంతరం పలువురు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం సాధ్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బోడుమల్లువారిపల్లె పంచాయతీలో గ్రామ సచివాలయం , ఆర్ఓ ప్లాంటు అలాగే గుర్రంకొండ మండలం శెట్టివారిపల్లె పంచాయతీ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని కలికిరి మండలం మర్రికుంటపల్లె పంచాయతీలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అన్ని రకాల సేవలు గ్రామీణ ప్రాంతాల్లోనే అందుబాటులో ఉన్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌కుమార్‌రెడ్డి, జీవి. రాకేష్‌రెడ్డి, సర్పంచి బీసీ జయలక్ష్మీదేవి,పీలేరు సర్పంచి జీనత్‌షఫీ, వైస్ ఎంపీపీ ఎన్‌వి.చలపతి, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి , ముత్యార్, విద్యార్థి సంఘ నాయకులు సుంకర చక్రదర్,హరిప్రసాద్‌నాయుడు, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైటప్ః సచివాలయ భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు (6,7)

# అట్టహాసంగా వెల్లాల దేవస్థానం చేర్మేన్ ప్రమాణస్వీకారం

రాజుపాళెం,మార్చి11,ప్రభాతవార్త.మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోనిశ్రీసంజీవరాయస్వామి,శ్రీచెన్నకేశవస్వామి, శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయాల దేవాదాయశాఖ నూతన ట్రస్టు బోర్డు చేర్మేన్‌గా పర్లపాడు గ్రామానికి చెందిన బుక్కసముద్రం జగధీశ్వరరెడ్డి ప్రమాణస్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగినది.వెల్లాలోని శ్రీసంజీవరాయస్వామి కళ్యాణ మంటపంలో సోమవారం వైకాపా యువనాయకులు రాచమల్లు రాఘువేంద్రారెడ్డి సమక్షంలో దేవాదాయశాఖ పర్యవేక్షనాధికారి బి.వి.నరసయ్య,ఇస్పెక్టర్ నరశింహ్మాసింగ్ ఆద్వర్యంలో వేదపండితుల మంత్రోక్షరణలతో బందుమిత్రులు,వైకాపా నాయకుల సమక్షంలో ఆలయ నూతన ట్రస్టుబోర్డుచేర్మేన్ జగదీశ్వరరెడ్డి,బోర్డు సభ్యులు వెంకటరామిరెడ్డి,సౌజన్య,సుప్రజ,ఆనందుడు ,రమాదేవి,సుబ్బలక్షుమ్మ,దాసమ్మ,రాములమ్మలు, ఏక్స్ అఫిసియో సభ్యులుగా వీణా మాధవయ్య ప్రమాణ స్వీకారం ఘనంగా నిరన్వహించారు. ఈసందర్భంగా జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆశీస్సులతో నేడు వెల్లాల ఆలయ బోర్డు చేర్మేన్‌గా ప్రమాణస్వీకారం చేయటం ఎంతోసంతోషంతో పాటు నాకు బాధ్యతను పెంచిందని,నాపైన నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తొలుత శ్రీసంజీవరాయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీచెన్నకేశవస్వామిని, శ్రీభీలింగేశ్వరర స్వామిని బోర్డు సభ్యులు,చేర్మేన్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో పోరెడ్డినరశింహ్మారెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి, అంజనీకు మారి,ప్రవళ్ళిక, వెలవలి నారాయణరెడ్డి ,సూర్యనారాయణరెడ్డి, రాజారాం రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి ,గౌతంరెడ్డి, రాజశేఖరరెడ్డి,వెంకటరెడ్డి ,రంగారెడ్డి,బల రామిరెడ్డి ,బాలనాగిరెడ్డి, ఇతర వైకాపా నాయకులు తదితరలు పాల్గోన్నారు.



# బహుజనుల రాజ్యాధికారమే బిసీవై పార్టీ ప్రధాన లక్ష్యం

## బీసీవై వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్




ప్రొద్దుటూరు, మార్చి 11, ప్రభాతవార్త:
రాష్ట్రంలో అధిక జనాభా గల బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా భారత చైతన్య యువజన పార్టీ ఆవిర్భవించిందని బిసీవై వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహుజనుల ధర్మపోరాట సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల వాతీవరణం సమీపించిన నేపధ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మిమ్మల్ని అందరిని కలవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు పొత్తుల చర్చలు, మేనిఫెస్టోలపై పర్యవేక్షణ లాంటి కార్యక్రమాలతో బిజీగా గడుపుతున్నారని అన్నారు. అధికార పార్టీ తిరిగి అధికారం చేపట్టేందుకు నానా తంటాలు పడి సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్నరాజకీయ పార్టీలు అధికారం చేపట్టేందుకు ప్రజలను ఎలా మభ్యపెట్టాలి ఎలా ఓట్లు దండుకోవాలి ఎన్నికల్లో గెలిచి ఎలా అధికారం చేపట్టాలన్న ఆలోచనతో ఉన్నాయని విమర్శించారు. ఏ రాజకీయ పార్టీ అయిన యువతకుఉపాధి చూపించాలని, రైతులకు మేలు చేయాలి అని చెప్పే దమ్ము, ధైర్యం లేదన్నారు. మహిళా సాధికారత దిశగా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కోసం కృషి చేస్తామని చెప్పిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో 80శాతంఉన్న బహుజనులకు తప్పుడు హామీలు వాగ్దానాలు ఇచ్చి అధికారం చేపట్టేందుకు ప్రజల ముందుకు వస్తున్నాయన్నారు. అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ర సంపదను దోచుకొని రాష్ట్రాన్ని లూటీ చేయడమే తప్పప్రజలకు మేలు చేయాలని ఏ రాజకీయ పార్టీకి లేదన్నారు. రాష్ట్రంలో అన్ని రకాలుగా బహుజనులకు మేలు జరగాలంటే రాజకీయ తిరుగుబాట తప్పదని తెలిపారు. దేశ చరిత్రలోనే లేని విధంగా రాష్ట్రంలో అధికార పార్టీఅవినీతి, అరాచకాలను మూటగట్టుకుందని విమర్శించారు. రాష్ట్ర ఖనిజ సంపదను దూచుకొని లూటి చేస్తున్నాయని ప్రజలు గుర్తించారన్నారు. దేవాలయ భూములు, ఆస్తులు దండుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఈ ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేకపోగా ఎన్నికలకు సిద్ధమంటూ సభలు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. రాబోయే ఎన్నికలలో బహుజనులకు రాజ్యాధికారం కోసం బీసీవైపార్టీ కృషి చేస్తుందని బిసివై అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు సామాజిక వర్గాలు మాత్రమే పాలిస్తున్నాయని విమర్శించారు. బహుజనులకు రాజ్యాధికారం కావాలంటే బోడె రామచంద్ర యాదవ్ స్థాపించిన బీసీవై పార్టీకే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇంతవరకు బహుజనులు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేసిన బహుజనులు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేయలేదంటే ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. 60శాతంకు పైగా ఉన్న బహుజనులు పోటీ చేసేందుకు అర్హులు కాదా అని ప్రశ్నించారు. బీసీవై అభ్యర్థిగా బహుజనులు రాజ్యాధికారంకోసం పోటీ చేసినందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రొద్దుటూరు ప్రజలు సహకరించి ఒక అవకాశం ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, సుధాకర్ మరియు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కోలుకోలేని అంధత్వానికి కారణం గ్లకోమా

## డీఎంహెచ్‌వోడా.నాగరాజు

కడప వైద్యవిభాగం, మార్చి 11, ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా కోలుకోలేని అంధత్వానికి ప్రధాన కారణంగా గ్లకోమా వ్యాధి నిలుస్తోందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కె.నాగరాజు తెలిపారు. ప్రపంచ గ్లకోమా దినోత్సవం సందర్భంగా నగరంలోని పుష్పగిరి విట్రియో రెటినా ఇన్‌స్టిట్యూట్, కడప డీబీసీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుంచి రాజీవ్ పార్కు మీదుగా తిరిగి ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని డీఎంహెచ్‌వో నాగరాజు, డీపీఎం డా.సునీతలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పుష్పగిరి కంటి ఆసుపత్రి యూనిట్ హెడ్ సూర్యప్రకాష్, జీఎం సురేష్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ గ్లకోమా రహిత ప్రపంచానికి అందరం ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. ఏటా మార్చి 2వ వారంలో నిర్వహించే ప్రపంచ గ్లకోమా వారం ప్రాముఖ్యతపై సూర్య ప్రకాష్ ప్రసంగించారు. గ్లకోమా కన్సల్టెంట్ డా.వేదేష్ కులర్ణి మాట్లాడుతూ గ్లకోమా అధునాతన దశలలో చికిత్స, నిర్వహణ, శస్త్ర చికిత్సలపై మాట్లాడారు.

## వైఎస్ఆర్ చేయూత కానుకను అందించిన ఎమ్మెల్యే

కమలాపురం, మార్చి 11, ప్రభాతవార్త: స్థానిక మండల పరిషత్ ఆశరణలో వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీఎం అపర్ణ అధ్యక్షతన మండలంలోని డ్వాక్రా మహిళలకు సంబంధించిన మెగా చెక్కును అధికారుల సమక్షంలో మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏడీ నరసింహారెడ్డి, ఎంపీడీవో జ్యోతి, సీసీలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## 10వ డివిజన్‌లో బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప వైద్యవిభాగం, మార్చి 11, ప్రభాతవార్త: నగరంలోని 10వ డివిజన్ ఎన్‌జీవో కాలనీలో సోమవారం బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కడప నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి ఇంటింటికి వెళ్లి తెదేపా మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేసి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణ, శివకొండారెడ్డి, రవి, మాసాపేట శివ, అర్జున్, అప్సర్, జిలానీ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50 కుటుంబాలు తెదేపాలో చేరిక..

కడప వైద్యవిభాగం, మార్చి 11, ప్రభాతవార్త: నగరంలోని 6వ డివిజన్ కొండాయపల్లె విద్యుత్తు నగర్‌లో కట్ట దిలీప్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు తెదేపాలో చేరడంతో టీడీపీ కడప నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిరెడ్డి వవారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీని నమ్ముకున్న వవారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కట్టా దిలీప్, రాజగోపాల్‌రెడ్డి, ప్రసాద్, పూర్ణ, నాగేంద్ర, రాజు, పార్వతి, కిరణ్, హర్ష,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

పెండ్లిమర్రి, మార్చి 11, ప్రభాతవార్త: మండలంలోని ఏనుగువారిపల్లె గ్రామానికి చెందిన ఏనుగు చెంద్రాయుడు(62) పరుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. దాదాపు రూ.15లక్షలు పైగా అప్పులు చేసి, కౌలు పంటలు పండక అప్పులు ఎక్కువై దిక్కుదోచక రాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం చేశాడు. గుర్తించిన బంధువులు ఆసుపత్రికి తరలించడంతో రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఆర్య,వైశ్య సంఘం నేత శరత్ మృతి

## ఎమ్మెల్యే జడ్‌పి ఛైర్మన్ సంతాపం

రాజంపేట అర్బన్ మార్చి 11, ప్రభాతవార్త
రాజంపేట ఆర్య,వైశ్య సంఘం నేత రాజా శరత్ (32) ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. పనులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా బైపాస్ రోడ్డులోని ఎ-1 కళ్యాణమండపం వద్ద ఓ వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే శరత్ మృతి చెందాడు. కరోనా సమయంలో శరత్ హెల్పింగ్ హ్యాండ్స్ పేద విద్యార్థులకు సొంతంగా సంప్రదించి దాతలను సాయం చేసేవారు. శరత్ మృతి విషయం తెలుసుకునన మేడా మల్లికార్జునరెడ్డి, ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, జనసేన నేతశ్రీనివాసరాజులు సంతాపం వ్యక్తం చేశారు. భౌతిక కాయం వద్ద నివాలి అర్పించారు. శరత్ మృతితో ఆర్య,వైశ్య సంఘం ఒక మంచి నేతలు కోల్పోయిందని ఆసంఘం నేతలు నవీన్‌కుమార్, అశోక్‌కుమార్, గ్రంథే సత్యం ఆవేదన వ్యక్తం చేశారు.

## వైసిపి నేత పిచ్చిరెడ్డి మృతి పట్ల సంతాపం

రాజంపేట అర్బన్ మార్చి 11, ప్రభాతవార్త
మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీ వైసిపి నేత పిచ్చిరెడ్డి (50) ఆదివారం రాత్రి ఆయన స్వగృహంలో మరణించారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలి సుబ్బారెడ్డి వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మురళి పిచ్చిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. పార్టీ ఒక మంచి నేతను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## సచివాలయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



గుర్రంకొండ, మార్చి 11, ప్రభాతవార్త
ప్రజలు సచివాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అమిలేపల్లి,శెట్టివారిపల్లి సచివాలయాలను, రైతుభరోసా కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ప్రారంభించారు. సచివాలయ ప్రారంభోత్సవాలకు వచ్చిన చింతల రామచంద్రారెడ్డికి స్థానికులు గణస్వాగతంతోపాటు పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి తమ అభిమానాన్ని చాటుకొన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయాలు ఏర్పాటు చేయడమంటే ఎంతో సాహసోపేత నిర్ణయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కొనియాడారు. ప్రజలకు సంక్షేమ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందిన ప్రతి కటుంబం ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎపియమ్‌డిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి, ఎంపిపి అప్పల్ల, సింగిల్‌వెండ్ అధ్యక్షులు నక్కా చంద్రశేకర్, సర్పంచ్ డి. జమీర్‌అలీఖాన్, ఎంపిటిసి ఖధీర్, మస్తాన్‌రెడ్డి, నాయకులు సుధీర్‌రెడ్డి, శేకర్, కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ నాగార్జునరెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో వ్యర్థ పదార్ధలు తిని మృతి చెందుతున్న గోవులు

పట్టించుకోని ఆదికారులు, గోవుల యజమానులు



ఒంటిమిట్టమార్చి11ప్రబాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం రెండవ ఆయెద్యాగా పేరుగాంచిన ఒంటిమిట్టలో గోవులు వ్యర్థ పదార్థలు తిని మృత్యువాత పడుతున్నయి. ఒంటిమిట్టలో సుమారు 50 పైగా గోవులు వున్నయి, ఇవి గ్రామంలో తిరుగుతూ వీదులలో వున్న వ్యర్థ పదార్థలు తిని జీవిస్తున్నయి. పలు రకాల తిండి తిని మృతుచెందుతున్నయి. ముఖ్యంగాకవర్లు, గుడ్డలు తిని మృతి చెందుతున్నయి. ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్లు నిషేద ం చేసిన ఒంటిమిట్టలో ఎక్కడ పడితే ఆక్కడ ప్లాస్టిక్ కవర్లు దర్శనం ఇస్తాయి.గోవులు ఇలా మృత్యువాత పడుతుంటే ఆదికారులుకానీ, గోవుల యజమానులు కానీ పట్టించుకోవడం లేదు. గోవుల యజమానులు వాటికి సంతానం కలిగితే వాటిని ఆమ్ముకుంటారుగానీ వాటి గురించి పట్టించుకోరు.గో వులకు జబ్బులుగానీ, గాయాలకానీ ఆయితే యజమానులు పట్టించుకోవడంలేదు. వాటి సంతానం పైవున్న శ్రద్ద గోవులు ఆరోగ్యం పై యజమానులకు శ్రద్ద లేదు. గోవులు కొండకుపోయి గడ్డి తింటే ఆవి ఆరోగ్యంగా వుంటాయి. ఆలా కాకుండా గ్రామంలోని వీదులలో వున్న వ్యర్థ పదార్దలు తిని మృతు చెందుతున్నయి. వ్యర్థ పదార్దలు తినడంతో ఆవి జీర్ణం కావుదీ ంతో కడుపులో ఆలగే వుంట లా గ ఏర్పడి ఆవులు తిండి తినలేక బక్కచిక్కి పోయి మృతి చెందుతున్నయి.ఇప్పటికైనా గోవుల యజమానులు వాటి యెగ క్షేమాలు చూడాలని, లేకుంటేఆదికారులు స్ప ందించిగోవులను గోశాలలకు తరలించాలనిగోమాత భక్తులు కోరుతున్నరు.

## ఘనంగా ప్రపంచ గ్లకోమ వారోత్సవాలు

రాయచోటి, మార్చి 11, ప్రభాత వార్త :
ప్రపంచ గ్లకోమ వారోత్సవాలను సోమవారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో జిల్లా కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి డాక్టర్ రియాజ్‌బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లకోమ అనేది కంటికి సంబంధించిన వ్యాధి అని, కంటి లోపక పీడనం పెరిగి కంటి నరాలు సచ్చుపడిపోయే విధంగా చేసి రాను రాను కంటి చూపు తగ్గిపోతుందని తెలిపారు. ఈ లక్షణాలు రంగు వలయం ఏర్పడటం, తరచుగా తలనొప్పితో పాటు కంటి ఎరుపు, వాంతులు, కనుగుడ్డు నొప్పి కలిగి ఉండటం వంటివి ఉంటాయని తెలిపారు. ఈ గ్లకోమ ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కపపడకపోవచ్చునని, 35 నుండి 40 ఏళ్ల వారు ప్రతి ఒక్కరూ ఈ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఇంతకు పూర్వం కనుగుడ్డుపై గాయం తగిలిన వారు స్టెరైడ్ మందులు అధికంగా వాడేవారు షుగర్, బిపి ఉన్న వారు రక్త సంబంధీకులలో ఎవరికైనా గ్లకోమ వ్యాధితో బాధపడుతున్నట్లయితే ఆ కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఈ గ్లకోమ పరీక్ష అన్ని సామాజిక, ఏరియా వైద్యశాల ఆసుపత్రులలో ఆప్తమాలజిస్ట్‌ల దగ్గర చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ కిరణ్ కుమార్, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కల్పన, ప్రజలు పాల్గొన్నారు.

## న్యాయపరమైన సమస్యలు సత్వరం పరిష్కరించండి

## - అదనపు ఎస్పి విబి రాజ్ కమల్



రాయచోటి, మార్చి 11, ప్రభాత వార్త :
అన్నమయ్య జిల్లాలో స్పందన కార్యక్రమంలో ప్రజలు ఇచ్చే అర్జీలను పరిశీలించి న్యాయపరమైన వాటిని సత్వరం పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ విబి రాజ్ కమల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు హాజరై వారి యొక్క సమస్యలను అర్జీల రూపంలో తీసుకున్నారు. 29 మంది తమ సమస్యలను స్పందనలో ఇచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు.

## ముస్సిపాలిటిని సొంత ఆస్థిలాగా వాడుకుంటున్న ఎమ్మెల్యే

## మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 11, ప్రభాతవార్త: ముస్సి పాలిటీని సొంత ఆస్థి లాగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వాడుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డులోనిఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంట్లో పనిచేసే డ్రైవర్, వంట వారు, వైసిపి సోషల్ మీడియాలో పనిచేసే వారు ముస్సి పాలిటీ నుంచి జీతం తీసుకుంటున్నారనివిమర్శించారు. నాలుగేళ్లుగా ఈ ఐదు మంది ప్రజలు కట్టిన పన్నులతో జీతాలు తీసుకుంటూ ఎమ్మెల్యే ఇంట్లో పనిచేస్తున్నారని తెలిపారు. ఇది ఎంతవరకు సమర్ధనీయమని ప్రశ్నించారు. సొంత ఆస్థిలాగా ముస్సి పాలిటీనీ ఎమ్మెల్యేవాడుకుంటున్నారని విమర్శించారు. ఈ దుస్సాంప్రదాయం ఇక్కడ తప్ప మరెక్కడా లేదన్నారు. కాంట్రాక్టులు కూడ ఒకే వ్యక్తి పేరుతో చేస్తున్నారని, ఏ కౌన్సిలర్ నేరుగా సమస్యలు అధికారులకు చెప్పుకునే పరిస్థితి లేదనివివరించారు. ఎమ్మెల్యే రాచమల్లు ఆయన బావమరిది బంగారు రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని దుయ్య బట్టారు. ఎన్నికల ప్రచారానికి వాలంటీర్లను, వైన్‌షాపుల్లో పనిచేసే ఉద్యోగులను వినియోగించుకుంటున్నారని,ఏక పక్షంగా ఇలా ప్రభుత్వ జీతాలతో పని చేసే వారు రాజకీయ పార్టీ ప్రచారానికి పనిచేయడం సరైనది అవునా కాదో వారే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వివరించారు. ప్రజలు కూడ ఈ విశయాన్ని ఆలోచించి రానున్నఎన్నికలలో వారికి తగిన గుణపాఠం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ కౌన్సిలర్ చౌడం వెంకటకొండయ్య, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మా కార్యకర్త జోలికొస్తే సహించేది లేదు

## – టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి సాయినాథ్‌శర్మ

కమలాపురం, మార్చి 11, ప్రభాతవార్త: నా అనుకున్న వారిని, నా మనసులను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తేసహించేది లేదని టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దచెప్పలి, కొండాయపల్లి పంచాయతీలు నాకు రాజకీయంగా ఎంతగానో తోడ్పాటు అందించాయన్నారు. ఆ పంచాయతీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానన్నారు. ఆ పంచాయతీలలో నాకు సంబంధించిన అభిమానులు, కార్యకర్తలున్నారని వారికి అండగా ఉండేందుకు నేను ఎంత దూరమైనా వెళ్తానన్నారు. సోమవారం పెద్దచెప్పలి గ్రామంలో నా అభిమానులతో ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించుకోవాలని అందుకు అనుగుణంగా ఆదివారం సాయంత్రం మా కార్యకర్తలు పెద్దచెప్పలిలో ఇంటింటికి వెళ్లి సభ విజయవంతం చేయాలని కోరారన్నారు. అయితే కొంత మంది స్వార్థపరులు ఇది సహించలేక మా కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసి విచక్షణారహితంగా కొట్టడం జరిగిందన్నారు. పెద్దచెప్పలి నిషేధిత ప్రాంతం కాదని ఎవరైనా, ఎక్కడైనా సభలు ఏర్పాటు చేసుకోవచ్చని మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామని కొంత మంది రౌడీయిజం చేస్తూ రాచరిక పాలన చేయాలని చూస్తున్నారని ఇది తగదన్నారు. పుత్తా నరసింహారెడ్డి వర్గానికి చెందిన ఐదు మంది రౌడీలు పట్టపగలు ఆ గ్రామంలో నా వర్గీయులైన నాగరాజు, సురేష్, నాగరాజు ఆచారి, ప్రసాద్‌లను పెద్దాయన రమ్మంటున్నారని కారులో ఎక్కించుకొని పోవడంతో పుత్తా వారిపై దాడి చేశారన్నారు. రౌడీలు గూండాలతో రానున్న ఎన్నికల్లో ప్రజలను భయపెట్టి ఏజెంట్ లేకుండా చూసుకొని తామే ఆ ప్రాంతంలో ఏలుకోవాలని ప్రయత్నిస్తే సాగదన్నారు. పుత్తా ఆయన కుటుంబీకులు ఆయన అనుచరులు చేసిన అరాచకాలు అందరికీ తెలిసినవే అన్నారు. నేను న్యాయం, ధర్మం తప్పిన నాడు ఉరిశిక్షకైనా సిద్ధంగా ఉంటానన్నారు. పెద్దచెప్పలిలో నేను సభలు ఏర్పాటు చేసుకోవాలంటే పుత్తా అనుమతి ఏమైనా తీసుకోవాలా అని ఆయన తెలిపారు. గత 20 సంవత్సరాల నుంచి పుత్తా కోసం ఆ ప్రాంత అభివృద్ధి కోసం నా సొంత డబ్బులు పెట్టానే గాని ఆయన నుంచి చిల్లి గవ్వ కూడా ఆశించలేదన్నారు. ఇక్కడ రౌడీయిజం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. కడపలో సీనియర్ నేత రామచంద్రయ్య నా గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన ఎంత దిగజారుడు వ్యక్తి ఏ పార్టీలో ఉండి ఏ పార్టీలోకి వచ్చాడో అందరికీ తెలుసన్నారు. పార్టీ జెండా మోసిన నాపైన ఎన్నో క్రిమినల్ కేసులు ఉన్నాయని పార్టీ కోసం పని చేసిన మీరు ఒక్కరిపైన అయినా ఒక కేసు ఉందా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరరెడ్డి, నాగేంద్రరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుత్తాపై కేసు పెట్టడం ఎంత వరకు సమంజసం

కమలాపురం, మార్చి 11, ప్రభాతవార్త: పెద్దచెప్పలి, రామాపురంలో జరిగిన గొడవలలో ఎటువంటి సంబంధం లేని మా నాయకుడు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డిపై హత్యాయత్నం 307 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం ఎంత వరకు సమంజసమని టీడీపీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి తెలిపారు. సోమవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసుల ఎదుటే టీడీపీ కార్యకర్త భాస్కర్‌రెడ్డిని సాయినాథ్‌శర్మ భయభ్రాంతులకు గురి చేస్తూ తీసుకెళ్తుంటే మౌనంగా ప్రేక్షక పాత్ర వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. టీడీపీ కార్యకర్త భాస్కర్‌రెడ్డిని కాపాడుకునే చర్యల్లో భాగంగానే తెదేపా కార్యకర్తలు అక్కడికి వెళ్లడం జరిగింది. ఇంత వరకు భాస్కర్‌రెడ్డి ఆచూకీ జాడే తెలియకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయంపై పోలీసులను కేసు నమోదు చేయమని కోరడం కూడా తప్పేనా అని ప్రశ్నించారు. వాస్తవ విషయాలను గమనించి పోలీసులు కేసులు నమోదు చేయాలన్నారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి సాయినాథ్‌శర్మను హాస్పిటల్ వద్ద పరామర్శించిన విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారని కేవలం ఎమ్మెల్యే సాయినాథ్‌శర్మను అడ్డుపెట్టుకొని మా నాయకుడు పుత్తా నరసింహారెడ్డి గొడవ జరిగే ప్రదేశంలో లేకున్నా అతనిపై అక్రమ కేసు బనాయించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇది వరకు కూడా ఎమ్మెల్యే సంబంధం లేని వారిపై అక్రమ కేసు పెట్టించి ఇబ్బంది పెట్టిన విషయం తెలిసిందే ఆ కేసులో కూడా ఎమ్మెల్యే అభాసుపాలైన విషయం తెలిసిందే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా, రాఘవరెడ్డిలు, దివాకర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య కోసం ధరఖాస్తు చేసుకోండి

ఖాజీపేట, మార్చి 11, ప్రభాతవార్త: ఖాజీపేట మండల ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించేందుకు ఉచిత విద్య కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ఖాజీపేట మండల విద్యాధికారులు నాగ స్వర్ణలత,సత్య నారాయణలు ఒక ప్రకటనలో కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉచిత విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పేద వర్గాలకు చెందిన పిల్లలకు 25శాతం అన్నిప్రైవేటు పాఠశాలల్లోను ఉచితంగా విద్యను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కష్టపడితేనే ఉన్నత శిఖరాలకు

కొండాపురం, మార్చి 11, ప్రభాతవార్త ః కష్టపడితేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ప్రధానోపాధ్యాయుడు సురేష్ ప్రభుకుమార్ అన్నారు. కొండాపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురవకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు.

# చేయూత,స్త్రీనిధి మెగా చెక్కుల పంఫిణీ,

## ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి,

మైదుకూరు మార్చి 11, ప్రభాతవార్త : వైయస్సార్ చేయూత నాల్గవ విడత చెక్కుల పంఫిణీ కార్యక్రమం నంద్యాల రోడ్డులోని కెయస్సార్ కల్యాణ మండపంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని దువ్వూరు.చాపాడు,ఖాజీపేట,బ్రహ్మంగారిమఠం,మైదుకూరు మండలాలనుండిమహిళలు బారీ ఎత్తున హజరయ్యారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతూ మహిళా సాధికారత కోసం వైయస్సార్ చేయుత ద్వార ప్రతి అక్క,చెల్లెమ్మ భవిత మారాలనే సంకల్పంతో రాష్ట్రంలోని ప్రతి మహిళను లక్షాదికారిగా చేయాలనే లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి ఇస్తూన్న చేయూతకు కృతజ్ఞతగా ప్రతి ఒక్కరు మళ్లి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.పార్టీలతో సంబంధంలేకుండా 45సంవత్సరములు నిండి 60సంవత్సరములలోపు ఉన్న ప్రతి ఒక్కరికి చేయూత క్రింద 18వేల 750 రూపాయలు నేరుగా అక్కా, చెల్లెమ్మల ఖాతలో జమచేయడం జరుగుతుందన్నారు.చెప్పిన మాట ప్రకారం అన్ని పథకాలు అందిస్తూన్న జగన్మోహన్ రెడ్డి మరోక్కసారి ఆదరించవలసినదిగా మహిళలను కోరారు. మహిళా సాధికారత కోసం ఉత్సాహపడుతున్న మహిళలను ప్రోత్సహించడానికి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కేకు కట్‌చేసి మహిళలకు పంచిపెట్టగా సమావేశంలో పాల్గోన్న మహిళలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మహిళలకు మండలాల వారిగా స్త్రీ నిధి మెగా చెక్కును అందించారు.ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృది సంక్షేమ ఫలాలను నేరుగా తమ ఖాతాలోజమ చేస్తూన్నారని మహిళలకు చేయూత ద్వారా రుణాలను అందించడమే కాకుండా ఒక సోదరునిగా మహిళలకు తమ పిల్లలను చదివించుకోవడానికి ఇబ్బంది కలగకుండా ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం,బూట్లు ఇచ్చి నాణ్యమైన బోజనంఅందిస్తూ ఖర్చుల కోసం అమ్మఒడి,ఆసరా,విద్యాదీవేన,రైతు భరోసా వంటి పథకాలు అందంచి ఆదుకోవడం జరుగుతుందన్నారు.అర్హత ఉన్న ప్రతి మహిళకు ఈ 4సంవత్సరములలో 75వేల రూపాయల చోప్పున 26.98వేలమందికి 19.189.59కోట్ల రూపాయలు అందించామని మళ్లీ ఈ పథకం కొనసాగాలంటే వైయస్.జగన్మోహన్ రెడ్డినేతృత్వంలోరి వైయస్సార్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మెన్ శ్రీమన్నారాయణరెడ్డి,పట్టణ అధ్యక్షులు లింగన్న,మహిళా అధ్యక్షురాలు కిరణ్మయి,మునిసిపాలిటి కమీషనర్ జబ్బార్ మీయా,మండల వైస్‌ఛైర్మెన్ షరీప్,భరత్ రెడ్డి,మునిసిపల్ వార్డు ఇంచార్జులు తదితరులు పాల్గోన్నారు.

# టీడీపీ అభ్యర్థి విజయానికి కషి చేయండి



గాలివీడు, మార్చి 11 ప్రభాతవార్తః త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో రాయచోటి నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి విజయానికి అందరం కలిసి కట్టుగా కషి చేద్దామనివారి తమ్ముడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన సోమవారం మండల కేంద్రంలో తెదేపా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదని తెలిపారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. కార్యకర్తలందరూ సమన్వయంగా వ్యవహరించి పార్టీ అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కషిచేయాలని తెలిపారు. అనంతరం లక్ష్మీప్రసాద్‌రెడ్డి సమక్షంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వైసీపీ నాయకులు తెదేపాలోకి చేరారు.

## గ్రామ సచివాలయంను ప్రారంభించిన నారాయణరరెడ్డి

రాజుపాళెం,మార్చి11,ప్రభాతవార్త. మండల పరిదిలోని వెలవలి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయంను సోమవారం మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరు గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలను పొందుటకు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని బావించిన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన ఎంతో మంచిదని కొనియాడారు.ప్రభుత్వ సేవలు పొందుటకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా సచివాలయవ్యవస్థ ద్వారా మనముందుకే ప్రభుత్వసేవలు వస్తున్నాయని తెలిపారు.ముఖ్యఅథిథిగా వైకాపా యువనాయకులు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ప్రారంభోత్సవంలో పాల్గోన్నారు,ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీకుమారి,సర్పంచ్ మహబూబ్‌భాష ,ఎంపిడిఓ వెంకటరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు,రాజారాం రెడ్డి,వెంకట రెడ్డి,సూర్యనారాయణ రెడ్డి,బండి ఉమామహేశ్వం 'రెడ్డి,శివ,వెంగళాయపల్లె శ్రీనివాసులరెడ్డి, శివనాగిరెడ్డి, రాజశేఖరరెడ్డి, మధుసూధన్‌రెడ్డి,సుబ్బరాయుడు,జ్ఞానానందు,గౌతంరెడ్డి, ఇతర సచివాలయ అధికారులు తదితరులు పాల్గోన్నారు.



## జన ఔషధ మందుల దుకాణాన్ని

# ప్రారంభించిన డీసీసీ బ్యాంకు ఛైర్మన్



పులివెందుల రూరల్, మార్చి 11, ప్రభాతవార్త ః పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లెలో యర్రబల్లె పీఏసీఎస్‌లో ఏర్పాటు చేసిన జన ఔషద మందుల దుకాణాన్ని డీసీసీ బ్యాంకు ఛైర్మన్ మల్లెల ఝాన్సీరాణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ కొనుగోలు చేసే మందులపై 50 నుండి 70శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో రాజేంద్రకుమర్, సొసైటి అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, సీఈవో గంగరాజు, డైరెక్టర్లు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు మూలి బలరామిరెడ్డి, అజ్జుగుట్టు భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా తెలుగు యువత అధికార ప్రతినిధిగా నరసింహులు



మైదుకూరు రూరల్, మార్చి 11 ప్రభాతవార్తః మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదేశాల మేరకు మైదుకూరు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధిగా నానుబాల నరసింహను నియమిస్తూ ప్రకటన విడుదల చేయడమైనది. తెదేపాలో అనేక సంవత్సరాలుగా పార్టీ అభివద్ది కోసం కష్టపడ్డ తనకు మా నాయకుడు పుట్టా సుధాకర్ యాదవ్ తగిన గుర్తింపు ఇవ్వడం పట్ల సంతోషంగా ఉందని ఆయనకు కతజ్ఞతలు తెలిపారు. తనకు పదవీ రావడానికి సహకారం అందించిన నాయకులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు.

